# నేడు జిల్లాకు.. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత..!

**-సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు హాజరు**

**-పలు బీసీ కుల సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) జాతీయ నాయకురాలు, తెలంగాణా జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో పర్యటించనున్నారు. ఉద యం హైదరాబాద్ నుండి బయలుదేరి నేరుగా 10 గంటలకు ఖమ్మం రూరల్ మండలంలో ఉన్న సబ్ జైలుకు చేరుకుంటారు. అక్కడ జైలులో ఉన్న భద్రాద్రి కొత్తగూడెం




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




# ఖమ్మం


శనివారం | 15 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 4


# ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-భయాన్ని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలి..**

**-వ్యాపారవేత్త ఆలోచనా ధోరణి మహిళలు అలవర్చుకోవాలి..**

**-వ్యాపార నైపుణ్య శిక్షణా శిబిరాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవాలి..**

**-గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ఫ్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి**

ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రెండు రోజుల పాటు జిల్లాలోని 5 నియోజకవర్గాల గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ఫ్ సిబ్బందికి చిన్న తరహా వ్యాపారాల నైపుణ్యాభివృద్ధిపై స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొదటి రోజు మధిర, సత్తుపల్లి అసెంబ్లీ నియోజక వర్గాలకి సంబంధించి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి మహిళలకు ఆర్థిక బలం, ఆర్థిక స్వతంత్రత



**ముదిగొండ శివారు హైవేపై ఘోర**

# రోడ్డు ప్రమాదం

**-డీసీఎం వ్యాను బోల్తా**

**- ఇద్దరు మృతి**

**-ఎనిమిది మందికి తీవ్ర గాయాలు**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి**

నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం సమీపాన ఉన్న ఓగ్రానైట్ పరిశ్రమ నుండి గ్రానైట్ నాపరాళ్లను డీసీఎం వ్యాన్ లో లోడ్ చేసుకొని,డ్రైవర్ తో సహా 10 మంది కూలీలతో శుక్రవారం ఖమ్మం-కోదాడ హైవేపై,ఖమ్మం వైపు వెళుతుండగా ముదిగొండ శివారి హైవేపై డీసీఎం ఓవర్ లోడ్ వలన -టైరు విల్ తిరగడంతో వాహనం పల్టీ కొట్టింది. దీంతో గ్రానైట్ రాళ్లు కూలీల మీద పడి సంఘటన స్థలంలోనే ఇద్దరు మృతి చెందగా ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందిన వారిలో గుండాల మండలం కొమరారం గ్రామానికి చెందిన బానోతు హుస్సేన్ (30) డోర్నకల్ మండలం

# డీసీసీబీ, డీసీఎంఎస్.. పదవీకాలం పొడిగింపు..!

**-ఉత్తర్వులు అందచేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



# డీసీఎం బోల్తా ఘటన పై మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి..

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి**

ఖమ్మం : ముదిగొండ జాతీయ రహదారి పై గ్రానైట్ లోడ్ తో వస్తున్న డీసీఎం బోల్తా పడిన ఘటన పై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రమాదంలో ఖమ్మం కార్పొరేషన్ ఒకటవ డివిజన్ కైకొండాయిగూడెంకు చెందిన ఇద్దరు మృతి చెందగా విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని



# ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత...

ఉంటేనే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం వల్ల కుటుంబాలు బాగుపడతాయని, పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు కూడా ఎదిగేందుకు నమ్మకం ముందు తరాలకు వస్తుందని అన్నారు. వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు ధైర్యం ఉండాలని, ప్రారంభంలో మనకు వంద రకాల సందేహాలు, భయాలు ఉంటాయని వీటిని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలని అన్నారు. వ్యాపారాలు ఒకే రోజు విజయవంతం కావని, వ్యాపారాలు నడపడంలో నేర్పు, ప్రణాళిక ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఏ వస్తువు అధికంగా వ్యాపారం అవుతుంది, ప్రస్తుతం ఉన్న మార్కెట్ పరిధిలో వ్యాపారాన్ని ఎలా పెంచుకోవాలి, మన లాభం మార్జిన్ ఎంత ఉంటుంది వంటివి ఆలోచించి అడుగు వేయాల్సి ఉంటుందని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో కష్టమర్ల ఆలోచనా సరళిని పరిశీలించి మన వ్యాపారాలు ఉండాలని అన్నారు. ఏ వస్తువుల విక్రయం వల్ల మనకు అధిక లాభం, వ్యాపారం అవుతుందో గమనించి జాగ్రత్తగా చేయాలని అన్నారు. మన దగ్గర ఉన్న డబ్బును రెట్టింపు ఎలా చేయాలి అనే ఆలోచన నిరంతరం ఉండాలని, మనకు సరిపోతుంది అనే ఆలోచన ఉండవద్దని అన్నారు. చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి ఎదిగిన అనేక ఉదాహరణలు మన ముందు ఉన్నాయని అన్నారు. జీవనోపాధి పెంపుదల, వ్యాపారాల నైపుణ్యాభివృద్ధికి అందించే శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు అవసరమైతే అదనపు శిక్షణా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప దేశాలలో మన భారతదేశం ఒకటని, ఇందులో మతాలు, కులాలకు అతీతంగా మహిళలు కొంతమేర వెనుకబడి ఉన్నారని, సమాజంలో 50 శాతం ఉన్న జానాభా వర్క్ ఫోర్స్ లో రాణించకపోతే దేశ అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. మహిళలు సరైన అవకాశాలు లేక వెనకబడి ఉన్నారని, వారికి అవకాశాలు వస్తే అద్భుతంగా రాణించే క్షమత వారికి ఉందని అన్నారు. ఒక మహిళ అభివృద్ధి చెందితే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందినట్లు అవుతుందని, ధైర్యంగా ముందడుగు వేసి విజయవంతం కావాలని, మీ ధైర్యానికి, మీకు, మేము అండగా ఉంటూ, మీకు కావల్సిన సహకారం అందిస్తామని అన్నారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (ఏ.ఎల్.ఈ.ఏ.పి) స్కిల్ డెవలప్మెంట్ చైర్ పర్సన్ అన్నపూర్ణ మాట్లాడుతూ,లి మహిళలకు ఉన్న అవకాశాల గురించి తెలుసుకొని పైకి ఎదగాలని అన్నారు. తల్లిగా పిల్లలను ఎలా జాగ్రత్తగా పెంచుతారో, అదే రీతిలో మన వ్యాపారాలను కూడా బాధ్యతాయుతంగా నిర్వర్తించి దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలకు దోహదపడాలని అన్నారు. మహిళలకు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సంపూర్ణ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం గ్రామీణ వ్యాపారవేత్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, ఏ.ఎల్.ఈ.ఏ.పి. విజయవాడ రీజినల్ మేనేజర్ సునీత, ఐ.ఓ.ఎల్. ట్రైనర్ శివ నారాయణ, సి.హెచ్. రవీందర్, హైదరాబాద్ సేర్ప్ ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముదిగొండ శివారు హైవేపై ఘోర
# రోడ్డు ప్రమాదం



అన్నారం గ్రామానికి చెందిన గుగులోతు వీరన్న (28) ఇద్దరూ గ్రానైట్ రాళు కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు. కూలీలు రామదాసు, కర్ణ, అశోక్, కుమార్, సుందర్, రవి, వినోద్ వారికీ కాళ్లు, చేతులు శరీరానికి తీవ్రగాయాలు కావడంతో సమాచారం తెలుసుకున్న ముదిగొండ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగ్రాతులను108లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ కూలీలందరూ ఖమ్మం జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన వారిగా వీరందరూ ఖమ్మం ఇండస్ట్రీ ఏరియాలో నివాసం ఉంటూ కూలీలుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు.

ఈ రోడ్డు ప్రమాదం వారి కుటు-ంబాల విషాదం నింపింది. రోడ్డు ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసినట్లు- సిఐ ఓ మురళి తెలిపారు.

# డీసీసీబీ, డీసీఎంఎస్.. పదవీకాలం పొడిగింపు..!

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి**

రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాల జిల్లా కేంద్ర సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) పాలకవర్గం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘుల (పాక్స్) పాలకవర్గాలు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీఎంఎస్)ల పదవీకాలన్ని 6 నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఫిబ్రవరి 15, 2025తో సహకార సంఘాలు, చైర్మన్‌ల పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో పొడిగింపు ఉత్తర్వులు రావడం విశేసం. ఆ మేరకు ఉత్తర్వులను తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, డీసీసీబీల చైర్మన్లు సత్తయ్య, రమేష్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బోజా రెడ్డి, దొండపాటి వెంకటేశ్వరరావు, టీ-జీ క్యాబ్ ఎండీ గోపి ఐఏఎస్‌తో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా అందుకున్నారు. దీంతో డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్‌లతో పాటు డైరెక్టర్లు, పాలకవర్గ సభ్యులు, సహకార సొసైటీల చైర్మన్‌లు, డైరెక్టర్లు మరో 6 నెలల పాటు పదవుల్లో కొనసాగనున్నారు. డీసీసీబీ ఉమ్మడి జిల్లా చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుతో పాటు ఆయా పాలకవర్గాలు పదవుల్లో కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సహకార సంఘాల పదవీ కాలం పొడిగించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వంలో సహకార సంఘాలకు అందిస్తున్న సహాయ సహ కారాలు అబినందనీయం అన్నారు. రైతుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ సంఘాల బలోపేతానికి రాబోయే రోజుల్లో మరింత కృషి చేస్తామని వారు స్పష్టంచేశారు.

# నేడు జిల్లాకు.. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత..!

జిల్లా బీఆర్ ఎస్ నాయకులు, డీసీసీబీ డైరెక్టర్ లక్కినేని సురేందర్‌ను పరామర్శిస్తారు. ఉదయం 10.30 గంటలకు ఇల్లందు రోడ్డులోని పాండురంగాపురం వద్ద ఉన్న సంత్ సేవాలాల్ మందిరం వద్ద సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొంటారు. అక్కడ నుండి బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం తెలంగాణా భవన్‌కు చేరుకుని సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డు సప్తపది ఫంక్షన్ హాల్‌లో తెలంగాణా జాగృతి సారధ్యంలో జరిగే బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం తిరిగి హైదరాబాద్‌కు తరలివెళ్తారు. ఆ మేరకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, రాజ్యసభ సభ్యులు (ఎంపీ) వద్దిరాజు రవిచంద్ర సారధ్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు.

# సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతుల ఏర్పాట్లు

## సర్దార్ పటేల్ క్రీడా ప్రాంగణంను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి**

క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సర్దార్ పటేల్ స్టేడియంలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం ను సందర్శించారు. పటేల్ మైదానంలోని స్విమ్మింగ్ పూల్, షటిల్ బాడ్మింటన్ కోర్టులు, స్కేటింగ్ శిక్షణ రోప్, జిమ్నాస్టిక్స్ హాల్, లాన్ -టె-న్నిస్ కోర్టు, ఆర్చరీ కేంద్రం, వాల్ బాల్ కోర్టు, ఓపెన్ జిమ్, నెట్ క్రికెట్ గ్రౌండ్, వ్యాయామ కేంద్రం, నడక మార్గం, ఇన్ డోర్ గేమ్, స్టేడియంలో అవుట్‌డోర్ ప్రాంతాలను కలియతిరిగి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

క్రీడాకారులకు మెరుగైన క్రీడావసతులు కల్పించడంతో పాటు- సర్దార్ పటేల్ స్టేడియంను క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సౌకర్యాల



ఏర్పాటు-, అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, క్రీడావసతుల కల్పనపై సంబందిత అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు. క్రీడా అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కలిపించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అక్కడి పరిస్థితులను స్వయంగా చూసి చేపట్టాల్సిన మార్పులు చేర్పులను సూచించారు. ప్రమాణాలకు అనుగుణంగా క్రీడా ప్రాంగణంను తీర్చిదిద్దాలని, స్టేడియం స్థితిగతులపై మౌళిక సదుపాయాల కోసం ప్రతిపాదనలు సిద్దం చేయాలన్నారు. స్టేడియంలో ఫర్నీచర్, విద్యుత్ పరికరాలు, శానిటేషన్ విభాగం, గోడల ఎత్తు పెంపు, కనీస మరమ్మత్తులు తక్షణనమే పనులు చేసేందుకు ఏర్పాటు-చేయాలని అన్నారు. దానికి సంబంధించిన అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్రీడాకారుల అవసరాలను గుర్తించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే లైటింగ్‌లో ఎటు-వంటి ఇబ్బందులు లేకుండా సరిచూసుకోవాలని సూచించారు. అనంతరం పోటీ-క్రీడలకు శిక్షణ పొందుతున్న క్రీడాకారులతో కలెక్టర్ ముచ్చటించారు. ఇంకా ఏమీ సౌకర్యాలు కావాలని అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు పౌష్టికాహారం, పండ్లు ఇవ్వాలని, వారికి ట్రాక్ సూట్స్, స్పోర్ట్స్ షూ, అవసరమైన క్రీడా సామాగ్రి అందించాలని కలెక్టర్ అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, కోచ్ మతీన్, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.



# ప్రేమ వివాహాలను ప్రోత్సహించాలి...





## కులాంతర వివాహం చేసుకున్న జర్పుల సుమన్ బేబీ కళ దంపతుల సూచన

**కూసుమంచి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి**

ప్రేమ వివాహాలను ప్రోత్సహించాలని, నేటి సమాజంలో యువత ప్రేమ పేరుతో మోసపోకుండా ఉండాలంటే ప్రేమ వివాహాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని కూసుమంచి మండలం ధర్మ తండా గ్రామస్తుడు జర్పుల సుమన్ సూచించారు. శుక్రవారం ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ప్రైవేటు రంగంలో చిరు ఉద్యోగిగా పనిచేస్తూ సిద్ధారెడ్డి కాలేజీలో చదువుకుంటున్న ఇల్లందు పట్టణానికి సమీపంలోని తూరుబాక గ్రామానికి చెందిన బేబీ కళ అనే అమ్మాయిని ప్రేమించి పెద్దలను ఒప్పించి వివాహం చేసుకున్నట్లు తెలిపారు. తాను ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకోవాలని తమ కుటుంబ పెద్దలతో పాటు అమ్మాయి కుటుంబ సభ్యులను కూడా ఒప్పించి పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రేమికుల దినోత్సవం సందర్భంగా వారు కుటుంబ సభ్యుల సమక్షంలో ధర్మ తండా గ్రామంలో కేక్ కట్ చేసినట్లు తెలిపారు. ఇరువురి కుటుంబ సభ్యులకు కేకు తినిపించి శుభాకాంక్షలు తెలుపుకున్నట్లు తెలిపారు. సుమన్ బేబీ కళ దంపతులకు ఇద్దరు కుమారులు జన్మించినట్లు వారంతా కుటుంబ సమేతంగా సుఖశాంతులతో ఉన్నట్లు తెలిపారు. నేటి యువత ప్రేమ పేరుతో అవగాహన లేకుండా ఆత్మహత్యల వైపు మల్లకుండా కుటుంబ సభ్యులను ఒప్పించి తాము ఏ లక్ష్యం కోసమైతే సమాజంలో జీవిస్తున్నారో ఆ లక్ష్యాన్ని సాధించేందుకు కృత నిశ్చయంతో ఉండి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. తమది కులాంతర మతంత్ర వివాహం అయినప్పటికీ ప్రస్తుతం ఇరు కుటుంబాల సభ్యులంతా కలిసిమెలిసి ఆనందోత్సాహాలతో జీవితాన్ని గడుపుతున్నట్లు తెలిపారు. తన భార్య బేబీ కల ధర్మ తండా గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తగా విధులు నిర్వహిస్తుందని, తానేమో ప్రైవేటు రంగంలో ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుమన్ బేబీ కళ దంపతులు నేటి యువతరానికి ప్రేమిస్తే పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకుని సుఖసంతోషాలతో జీవించి ఆదర్శంగా ఉండాలని సూచించారు.

# అనుమానాస్పద స్థితిలో 16 గొర్రెలు,మేకలు మృతి.

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఎదులాపురం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ రోడ్, ఆటో నగర్ నందు గుర్రలపాడు కు చెందిన గొర్రెలు కాపర్లు అయిన బుర్ర.వెంకన్న,దొడ్డ.ఉపేందర్,దొడ్డ.వీరభద్రమ్ లు గత 10 సంవత్సరాల నుండి గొర్రెలను పెంచుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు.రోజు వారీ దినచర్య లో భాగంగా గొర్రెలను మేతకు తోలుకొని వచ్చినారు.మధ్యహాన సమయంలో సుమారు పదహారు గొర్రెలు,మేకల అనుమానాస్పదంగా మృతిచెందాయి.సుమారు 2,40,000/- రూపాయల వరకు నష్టం వాటిల్లిందని గొర్రెలు కాపర్లు వాపోయారు.విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ అక్కడికి చేరుకొని గొర్రెలు కాపర్లను పరామర్శించి, తక్షణమే స్పందించి వెటర్నరీ డాక్టర్ కి ఫోన్ చేసి విషయాన్ని తెలియజేసారు.వెంటనే స్పందించిన డాక్టర్ గొర్రెలకు పంచనామా చేశారు.వీటి మృతికి కారణం అయిన అంశాలను రిపోర్ట్ ద్వారా తెలియచేస్తం అన్నారు.ఈ విషయాన్ని మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబురు దయాకర్ రెడ్డి దృష్టికి సురేష్ నాయక్ తీసుకువెళ్లడం జరిగింది.దానికి స్పందించి జరిగిన నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు.గొర్రెలు కాపర్ల కు సానుభూతి తెలియజేసారు. పాలేరు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్.పీ



చారి,మధులపల్లి మార్కెట్ డైరెక్టర్ భద్రకాళి,నాయకులు బొల్లం.వెంకన్న,శేష్ రెడ్డి,సత్తార్, గుర్రలపాడు వాసులు ఉన్నారు.

# ఆర్డిఓకి వినతి పత్రం అందజేసిన టిఎస్ యుటిఎఫ్ సభ్యులు



**కల్లూరు ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక,ఆర్థిక ,విద్య,ఉపాధి, రాజకీయ కుల గణన సర్వేలో పాల్గొన్న ఎన్యుమరేటర్లు,డేటా ఎంట్రీ ఆపరేటర్లకు అందవలసిన వేతనాలు అందలేదని వెంటనే అందజేయాలని ఆర్డీవో రాజేంద్రప్రసాద్ కు టీఎస్ యుటిఎఫ్ సభ్యులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులు సర్వేను విజయవంతంగా పూర్తి చేశారని, ప్రభుత్వ లక్ష్యాలకు తగిన విధంగా పనిచేసి సకాలంలో సర్వే పూర్తి చేశామని,కానీ ప్రభుత్వం ఇంతవరకు సర్వేలో పాల్గొన్న ఎన్యూమరేటరులకు వేతనాలు ఇవ్వలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి సకాలంలో సర్వేలో పాల్గొన్న సిబ్బందికి వేతనాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టి ఎస్ యూ టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి కె విజయకుమార్,కార్యదర్శులు వాంగ శ్రీనివాసరెడ్డి,గుర్రాల సుధీర్, వి అశోక్,తిరుపతమ్మ యన్నం నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్పుల.జముకు పార్థివ దేహానికి నివాళులర్పించిన ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి.



**కూసుమంచి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి**

కూసుమంచి మండలం ధర్మ తండా గ్రామానికి చెందిన జర్పుల. జముకు (85) అనారోగ్యంతో తో చనిపోగా ఆమె పార్థివదేహానికి పాలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఇంచార్జ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పూలమాలలు వేసినివాళులర్పించారు. రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు తుంబూరి దయాకర్ , కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి సమాచారం అందించగా స్పందించిన వారు జముకు నివాసానికి వెళ్ళి పార్థివదేహానికి నివాళ్ళు అర్పించారు. అనంతరం వారి కుమారులను పరామర్శించారు. దైర్యం చెప్పారు. జముకు ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి కూసుమంచి మండలం మాజీ ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్ నాయక్, జూకురి. గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రామ్ కుమార్, రామోజీ ,కుమార్ బద్రు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకం

### - మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

బంజారా గిరిజన సమాజానికి ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. నేడు ఆ మహనీయుడి జయంతి సందర్భంగా సేవాలాల్ ను స్మరించుకుంటూ శుక్రవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. సేవాలాల్ మహారాజ్ సమాజ సేవకు, సామాజిక సమానత్వానికి చేసిన కృషి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని కొనియాడారు. బంజారా తెగల అభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం ఆయన పాటు- పడటం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. బంజారా సమాజం ఐక్యంగా ఉంటూ, విద్యా, ఉపాధి రంగాల్లో మరింత పురోగమించాలని నామ ఆకాంక్షించారు. సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటి తరానికి దిశానిర్దేశం చేస్తాయని నామ తెలిపారు. సేవాలాల్ మహారాజ్ తన జీవితాన్ని తండాల్లోని మూఢనమ్మకాలను, సామాజిక అన్యాయాలను ఎదిరించి, నిరక్షరాస్యతను తగ్గించేందుకు, ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు ఉద్యమంలా కృషి చేశారు. సేవే తన లక్ష్యంగా, సత్యం, సమానత్వం తన ఆయుధాలుగా నమ్మి, కేవలం మాటల్లో కాకుండా ప్రతి కార్యాన్ని ఆచరణలో పెట్టి, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని నామ వెల్లడించారు.

## రోడ్డు ప్రమాద మృతులకు ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి సంతాపం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

గువ్వల గూడెం నుంచి గ్రానైట్ రాళ్ల లోడుతో ఖమ్మం వస్తున్న డీసీఎం వెనుక -టైర్ల ఫ్రేమ్ భాగం విరిగి..ముదిగొండ సమీపంలో బోల్తా పడిన దుర్ఘటనలో ఖమ్మం కార్పొరేషన్ ఒకటో డివిజన్ -కై-కొండాయిగూడెం కు చెందిన వీరన్న, హుస్సేన్ అనే ఇద్దరు మృతి చెందిన నేపథ్యంలో.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం బాధాకరమని పేర్కొంటూ.. మృతుల కుటు-ంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని సూచిస్తూ..ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మరియు ఆర్ఎంఓ డాక్టర్ రాంబాబు తో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఫోన్ లో మాట్లాడారు.